APTEL/25/A2326


# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం

పంపుటి : 1 | సంచిక : 10 | ఒంగోలు | శుక్రవారం 12-9-2025 | ఎడిటర్ : కుమార్ | పబ్లిషర్ : నరాల మురళీ | పేజీలు : 4 | వెల : రూ. 4/-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar





## భారత్, మారిషస్ ఒకే కుటుంబం

**ఇకపై లోకల్ కరెన్సీలో వాణిజ్యం: మోదీ**

**వారణాసిలో మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో ప్రధాని మోదీ భేటీ**

**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** భారత్, మారిషస్ రెండు దేశాలే కానీ- వాటి కలలు, గమ్యాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాలు కేవలం భాగస్వామ్యులు మాత్రమే కాదని ఒక కుటుంబమని వ్యాఖ్యానించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో

మిగతా 2లో

## భారీ ఉగ్రకుట్ర భగ్నం

**దిల్లీ స్పెషల్ పోలీసుల ఆపరేషన్**



**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** దేశంలో భారీ ఉగ్ర కుట్రను భగ్నం చేసిన దిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు నిందితుల వద్ద నుంచి పేలుడు పదార్థాల తయారీకి వాడే వస్తువులు స్వాధీనం దేశంలో భారీ ఉగ్ర కుట్రను దిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు భగ్నం చేశారు. ఉగ్రవాద మాడ్యూల్‌కు సంబంధించి నిన్న ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు ఇవాళ మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ముష్కరులంతా ఉగ్రవాదానికి బాగా ఆకర్షితులయ్యారనీ, పాకిస్థాన్‌కు చెందిన హ్యాండ్లర్ల సూచనలతో ఇక్కడ పని చేస్తున్నారని దిల్లీ పోలీసులు తెలిపారు. పేలుడు పదార్థాలు తయారు చేసేందుకు వాడే వస్తువులను ఈ ముష్కరుల నుంచి

మిగతా 2లో

### రాహుల్‌గాంధీ ఎవరికీ సమాచారం ఇవ్వకుండా

## విదేశాలకు వెళ్తున్నారు



**రాహుల్‌గాంధీ భద్రతా ప్రొటోకాల్‌ను ఉల్లంఘిస్తున్నారు: సీఆర్‌పీఎఫ్**

**సీఆర్‌పీఎఫ్ ఎల్లో బుక్ ప్రొటోకాల్‌ను ఉల్లంఘిస్తున్నారని ఆరోపణ**

**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** విదేశీ పర్యటనల సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సెక్యూరిటీ ప్రొటోకాల్ ఉల్లంఘునకు పాల్పడుతున్నార వెల్లడించింది. ఈ మేరకు ఆయనతోపాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ

మిగతా 2లో

## 'పుష్ప' స్టైల్‌లో ట్రంప్ రిప్లై



**ఇజ్రాయెల్ దాడిపై ఖతార్‌తో డబుల్ గేమ్ రూ.3,500 కోట్లు విలువైన దోహమంటున్ననెటిజన్లు..**

**ట్రంప్ సర్కారు తీరుతో షాక్‌లో ఖతార్**

**వాషింగ్టన్ :** పుష్ప' సినిమాలోని '5 నిమిషాల ముందు కాల్ చేయాల్సింది. లేట్ చేశావు' అనే డైలాగ్ గుర్తుంది కదూ!! అచ్చం ఇలాంటి రియాక్షన్, రిప్లైతోనే మిత్రదేశం ఖతార్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చుక్కలు చూపించారు. 'పుష్ప' మూవీలో ఒక స్మగ్లర్ బావ

మిగతా 2లో




**జగన్ సన్నిహితుడు సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు**

**లిక్కర్ స్కాంలో ఆర్థిక లావాదేవీలపై సిట్ ప్రత్యేక దృష్టి - కీలక డాక్యుమెంట్లు బయటపడే అవకాశాలు**

**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన సొత్తులో కొంత మొత్తాన్ని జగన్ సన్నిహితుడు, ఎమ్మార్ ప్రాపర్టీస్ కేసులో సహనిందితుడైన నర్రెడ్డి సునీల్‌రెడ్డి డొల్ల కంపెనీల ద్వారా విదేశాలకు తరలించారని భావిస్తున్న సిట్, సునీల్‌రెడ్డి డైరెక్టర్‌గా ఉన్న కంపెనీల్లో సోదాలు చేసింది. హైదరాబాద్, విశాఖపట్నాల్లో 10 కంపెనీల్లో 5 చోట్ల ఉదయం నుంచి రాత్రి వరకూ ఏకకాలంలో తనిఖీలు చేపట్టింది. సోదాల్లో భాగంగా కీలక డాక్యుమెంట్లు, హార్డ్‌డిస్క్‌లు, కంప్యూటర్లను సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఫోరెన్సిక్ నిపుణులతో కొన్ని కీలక ఆధారాలూ సేకరించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ కుంభకోణంలో కొల్లగొట్టిన సొత్తు మళ్లింపు కోసం జగన్ తరఫున పెద్ద ఎత్తున డొల్ల కంపెనీలు ఏర్పాటుచేసిన చరిత్ర సునీల్‌రెడ్డికి ఉంది. తాజాగా సునీల్‌రెడ్డి డైరెక్టర్‌గా కొనసాగిన కంపెనీల నుంచి పలు అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు సిట్ గుర్తించింది. అందుకే సోదాలు చేపట్టింది. మద్యం కుంభకోణం కేసులో జగన్‌కు అత్యంత సన్నిహితులు, ఆయన తరఫున ఆర్థిక వ్యవహారాలు చక్కబెట్టేవారి పేర్లు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో దర్యాప్తు కీలక మలుపు తిరిగే అవకాశముంది. మద్యం కేసు దర్యాప్తులో సిట్ మరింత స్పీడు పెంచింది. జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో గురువారం సిట్ సోదాలు నిర్వహించింది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక సునీల్‌రెడ్డి గ్రీన్‌టెల్ ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పీ, గ్రీన్‌స్మార్ట్ వెంచర్స్ ఎల్ఎల్‌పీ, గ్రీన్‌టెక్ ఇంజినీరింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, వయోలేట ఫర్నిచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శేఖర్ ఫౌండేషన్, ఆర్.ఆర్.గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్

మిగతా 2లో



### మంత్రి లోకేశ్ చొరవ

## అధికారుల చర్యలు

**ప్రత్యేక విమానంలో నేపాల్ నుంచి సురక్షితంగా రాష్ట్రానికి 144 మంది**

**పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు**

**న్యూఢిల్లీ/అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి ఫలించింది. నేపాల్ నుంచి పలువురు యాత్రికులను సురక్షితంగా రాష్ట్రానికి తరలించారు. ఈ రోజు ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానం 144 మందిని తీసుకుని నేపాల్? నుంచి ఏపీకీ చేరుకుంది. ఆ విమానం విశాఖలో 104 మందిని దించి, ఆ తర్వాత మిగిలిన 40 మందిని తిరుపతి విమానాశ్రయానికి చేర్చనున్నట్లు అధికారులు తెలిపారు. అందుబాటులో ఉన్న కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులకు స్వాగతం పలకాలని మంత్రి లోకేశ్ సూచించారు. విశాఖ, తిరుపతి చేరుకున్న యాత్రికులను వారి స్వస్థలాలకు

మిగతా 2లో

### ట్రాఫిక్ రూల్స్

## పాటించాల్సిందే



**కొండేపి, ప్రజలకి చేరువ ప్రతినిధి**

కొండపి ఎస్సై ప్రేమ్ కుమార్ పిలుపు కొండేపి లోని ఎన్టీఆర్ బొమ్మను సెంటర్ కామేపల్లి రోడ్డు సెంటర్లో సరైన ధూపత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి పెనాల్టీలు విధిస్తున్న ఎస్ఐ ప్రేమ్ కుమార్ ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ కచ్చితంగా వాహన దారుడు ధరించాల్సిందేనని డ్రైవింగ్ లైసెన్స్ బండికీ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు పలు సూచనలు తెలియజేశారు మైనర్లకు వాహనాలు నడిపిన తల్లిదండ్రులు బాధ్యత వహించాలని ఎస్సై తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రేమ్ కుమార్ ఏఎస్ఐ అంకారావు కానిస్టేబుల్ సుధాకర్ పాల్గొన్నారు.





### రెండోసారి అవకాశం

## మరింత బాధ్యతను పెంచింది

**టీటీడీ కొత్త ఈవో అనిల్‌కుమార్ సింఘాల్**

**రెండోసారి టీటీడీ ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్**

**శ్యామలరావు నుంచి బాధ్యతల స్వీకరణ**

**నడకమార్గంలో భక్తులతో అభిప్రాయాలు తెలుసుకున్న సింఘాల్**

**తిరుపతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా రెండోసారి అవకాశం రావడం తన బాధ్యతను మరింత పెంచిందని అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు. బదిలీపై వెళ్తున్న శ్యామలరావు నుంచి బుధవారం ఆయన శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు

మిగతా 2లో

ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం

# సంపాదకీయం

## ప్రైవేటు వైద్యంపై నియంత్రణ ఏది

మెరుగైన వైద్యం ప్రజల హక్కు. దీనిని ప్రజలకు అందించే బాధ్యత ప్రభుత్వాలది. కానీ దేశంలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులో లేదు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 35 శాతం మందికి, దళిత-గిరిజనులకు 47 శాతం మందికి వైద్య ఆరోగ్య, సేవలు అందుబాటులో లేవని ప్రభుత్వాలే ఒప్పుకుంటున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 80 శాతం పైగా స్పెషలిస్టులు, అవసరమైన పరికరాలు, సదుపాయాలు, మందులు అందుబాటులో లేవనేది అనేక సర్వేల్లో వెల్లడైంది. సీజన్‌లో ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన వందలాదిమందికి వైద్య సేవలు అందించే పరిస్థితి లేదు. ఈ పరిస్థితిని పర్యవేక్షించే నాథుడే లేడు. ప్రభుత్వ వైద్యుల స్పందన, హెల్త్ కేర్ ప్రజలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, ప్రభుత్వ వైద్యం మీద ప్రజలకు విశ్వాసం సన్నగిల్లి, రోగులు ప్రైవేటు బాట పడుతున్నారు. అన్ని రంగాల్లో మార్కెట్ శక్తుల ప్రాబల్యం పెరిగినట్లుగానే, వైద్యరంగంలో కూడా మార్కెట్ శక్తులు ప్రవేశించాయి. దీనివల్ల వైద్యుడు-రోగి సంబంధం పోయి, వైద్యం ఒక సరుకుగా మారింది. వైద్య రంగానికి సంబంధం లేనివారు కార్పొరేట్, మల్టీ స్పెషాలిటీ పేరుతో ప్రైవేట్ ఆస్పత్రులను నెలకొల్పుతున్నారు. వీటిలో లాభాపేక్ష తప్ప, సేవాభావం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఉదంతం ఇందుకు సజీవ సాక్ష్యం. ఈ సంతాన సాఫల్య కేంద్రం పిల్లలు లేని జంటల కోరికపై ఏ స్థాయిలో వ్యాపారం చేసిందో, ఎంత అనైతిక పద్ధతులను పాటించిందో విదితమే. 80 శాతం ప్రజలు వైద్య సేవల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెడుతున్నారు. ఇవి రోగం స్థితి, రోగుల అనుమానాలు%-%భయాలను క్యాష్ చేసుకుంటున్నాయి. ఆస్పత్రుల్లో చేరిన రోగికి బంధువులకు మనోధైర్యాన్ని ఇచ్చే బదులు, మానసిక ఒత్తిడి పెంచి వారి నుంచి డబ్బు పిండుకుంటున్నారు. రోగనిర్ధారణ చేయవలసిన ల్యాబ్‌లు, డాక్టర్ అడిగినట్లుగా రిపోర్ట్స్ తయారు చేస్తున్నాయి. రోగ నిర్ధారణకు చేయాల్సిన టెస్టుల స్థానంలో రోగి నుంచి బిల్లు వసూలు చేసే లక్ష్యంగా అనవసరపు టెస్టులు చేస్తున్నారు. మాస్టర్ చెకప్‌ల పేరిట కార్పొరేట్ కంపెనీలు చేస్తున్న ప్రచారానికి మధ్యతరగతి ప్రజలు బాగా ఆకర్షితులవుతున్నారు. పేషెంటుకున్న వ్యాధిపై పోరాడే సందర్భంలో డాక్టర్ ప్రధాన వనరు ఔషధాలే. ఈ ఔషధాలపై డాక్టర్లదే నిర్ణయాధికారం. దీంతో వీరికి పార్టీలు, టూర్స్, ఖరీదైన గిఫ్టులు, సెమినార్స్ వంటివి ఎరవేసి సేవకులుగా మార్చుకుంటున్నాయి ఫార్మా కంపెనీలు. అందుకే డాక్టర్ రాసిన మందులు అనుబంధ ఫార్మసీలో తప్ప బయట ఎక్కడా దొరకవు. వారి ఆదాయాల కోసం అవసరం లేని మందులను కూడా రోగితో తినిపిస్తున్నారు. దీంతో రోగుల ఆరోగ్యం ప్రమాదకరమైన స్థితిలోకి చేరుతోంది. తెలుగు రాష్ట్రాలలో 40%-%50 సంవత్సరాల మధ్య గల మహిళల్లో ఎక్కువ మందికి గర్భసంచిలు లేవనేది సత్యమే. గర్భసంచికి ఏ చిన్న సమస్య వచ్చినా క్యాన్సర్ పేరిట భయాలు నెలకొల్పి ఆపరేషన్లు చేసి వాటిని తీసేస్తున్న ఉదంతాలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గర్భిణీలకు నార్మల్ డెలివరీ చేయాలి.

(మొదటి పేజీ తరువాయి)

## విదేశాలకు వెళ్తున్నారు

రాసింది. విదేశీ పర్యటనల సమయంలో రాహుల్ తన భద్రతను సీరియస్‌గా తీసుకోవటం లేదని సిఆర్పిఎఫ్ వివిఐపి సెక్యూరిటీ చీఫ్ సునీల్ జునే పేర్కొన్నారు. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా విదేశీ పర్యటనలకు వెళ్తూ, సిఆర్పిఎఫ్ ఎల్లో బుక్ ప్రొటోకాల్‌ను రాహుల్ ఉల్లంఘిస్తున్నారని ఆయన తన లేఖలో వెల్లడించారు. సిఆర్పిఎఫ్ లేఖపై రాహుల్‌గాంధీ కానీ మల్లికార్జున ఖర్గే కానీ కాంగ్రెస్ పార్టీ కానీ స్పందించలేదు. రాహుల్ ఎఎస్ఎల్‌తో కూడిన జెడ్ ప్లస్ సెక్యూరిటీ పరిధిలో ఉన్నారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమెండోలతోపాటు 55మందితో కూడిన భద్రతా దళం ఆయనకు రక్షణగా ఉంటుంది. సెక్యూరిటీ ప్రొటోకాల్ ఉల్లంఘనపై రాహుల్‌కు సిఆర్పిఎఫ్ లేఖ రాయటం ఇది రెండోసారి.

## 'పుష్ప' స్టైల్‌లో ట్రంప్ రిప్లై

మరిదిని పుష్ప (అల్లు అర్జున్) చంపుతుండగా, స్మగ్లర్ నుంచి వీడియో కాల్ వస్తుంది. ఈ లైవ్ కాల్‌లో మాట్లాడుతూనే స్మగ్లర్ బావ మరిదిని పుష్ప అంతం చేస్తాడు. ఈక్రమంలోనే '5 నిమిషాల ముందు కాల్ చేయాల్సింది. లేట్ చేశావు' అంటాడు. మంగళవారం (సెప్టెంబరు 9న) ఖతార్? రాజధాని దోహాలో హమాస్ అధికార ప్రతినిధులు ఉన్న భవనం లక్ష్యంగా ఇజ్రాయెల్ 15 యుద్ధ విమానాలతో దాడి చేసింది. అమెరికా అనుమతితోనే ఈ ఎటాక్ చేశామని ఇజ్రాయెల్ అంటోంది. దాడిపై ఇజ్రాయెల్ నుంచి సమాచారం అందిన వెంటనే తాము ఖతార్‌కు తెలియజేశామని ప్రెసిడెంట్ ట్రంప్ అంటున్నారు. ఇజ్రాయెల్, అమెరికా డబుల్ గేమ్ నడుమ ఖతార్ నాలుక కరుచుకొని కామ్‌గా ఉండిపోవాల్సిన పరిస్థితి దాపురించింది.

దాడిపై ట్రంప్ ఖతార్ : ఖతార్‌లోని హమాస్ ఉగ్రవాదులపై దాడి కోసం అమెరికా నుంచి ముందే అనుమతి తీసుకున్నామని ఇజ్రాయెల్ అంటోంది. అమెరికాకు సమాచారం ఇచ్చాకే దాడి చేశామని వాదిస్తోంది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వైట్ హౌస్ అధికార వర్గాల స్పందనలో చాలా వైరుధ్యం కనిపిస్తోంది. ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడి, తన నిర్ణయం కానే కాదని ట్రంప్ అంటున్నారు. ఇజ్రాయెల్ దాడి చేయబోతోందనే సమాచారాన్ని వెంటనే ఖతార్‌కు చేరవేశానని ఆయన చెబుతున్నారు. ఒకవేళ ఇదే జరిగి ఉంటే, సకాలంలో సమాచారమే చేరి ఉంటే ఇజ్రాయెల్ దాడిని ఖతార్ ఆర్మీ నిలువరించి ఉండేది. కానీ అలా జరగలేదు. మిడిల్ ఈస్ట్‌లోని ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నుంచి ఖతార్ సర్కారుకు ఈ సున్నితమైన సమాచారం చేరే సరికే ఇజ్రాయెల్ దాడి మొదలైపోయింది. దీనిపై ఖతార్ ప్రభుత్వం ఒక స్పష్టమైన అధికారిక ప్రకటనను విడుదల చేసింది. దోహాపై ఇజ్రాయెల్ దాడి మొదలైన 10 నిమిషాల తర్వాత అమెరికా నుంచి తమకు సమాచారం అందిందని వెల్లడించింది. మొత్తం మీద అమెరికా, ఇజ్రాయెల్ దాపరికాల దాగుడుమూతల వ్యవహారాన్ని ఖతార్ మూల్యాన్ని చెల్లించుకుంది.

**నేను వెంటనే ఖతార్‌కు తెలియజేశాను : ట్రంప్**

'ఇజ్రాయెల్ దాడి చేయబోతోందనే సమాచారాన్ని నేను వెంటనే ఖతార్‌కు తెలియజేశాను. ఇజ్రాయెల్ అలా చేయడం సరికాదు. ఖతార్‌లో జరిగిన దాన్ని మేం స్వాగతించం' అని దాడి జరిగిన వెంటనే హడావుడిగా విలేకరులకు ట్రంప్ తెలిపారు.

**ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడి, నా నిర్ణయం కాదు : ట్రంప్**

'ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడం అనేది నేను తీసుకున్న నిర్ణయం కాదు. సార్వభౌమత్వం కలిగిన దేశం, అమెరికా మిత్రదేశం అయిన ఖతార్‌పై ఇజ్రాయెల్ ఏకపక్షంగా దాడి చేయడం సరికాదు. హమాస్ – ఇజ్రాయెల్ ఘర్షణలో శాంతి స్థాపన కోసం ఖతార్ మాకు చాలా రకాల సహాయ సహకారాలను అందిస్తోంది. ఖతార్‌పై చేసిన దాడి వల్ల, ఇజ్రాయెల్ లక్ష్యాలు కానీ, అమెరికా లక్ష్యాలు కానీ నెరవేరే దిశగా పురోగతి జరగదు' అని పేర్కొంటూ మంగళవారం రోజు ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ద్వారా ఆయన ఇజ్రాయెల్‌ను మందలించారు. ఖతార్‌కు తాము ఇచ్చే ప్రాధాన్యతను చెప్పారు.

సమాచారం చేరేలోగా దాడి జరిగిపోవడం దురదృష్టకరం : వైట్ హౌస్

'ఇజ్రాయెల్ దాడి చేయబోతోంది అనే సమాచారాన్ని వెంటనే ఖతార్‌కు తెలియజేయాలని మిడిల్ ఈస్ట్‌లోని తన ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్‌కు ట్రంప్ ఆదేశాలిచ్చారు. ఆ సమాచారం చేరేలోగా ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడి జరిగిపోవడం దురదృష్టకరం. అయితే హమాస్ ఉగ్రవాదులను నిర్మూలించడం అనేది గొప్ప లక్ష్యం' అని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కెరోలిన్ లీవిట్ విలేకరులకు తెలిపారు.

భారత్‌లాగే ఖతార్‌నూ ఖంగు తినిపించిన ట్రంప్

అమెరికా ప్రభుత్వాన్ని, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సంతోష పెట్టడానికి ఆయిల్ రిచ్ అరబ్ దేశం ఖతార్ చాలానే ప్రయత్నాలు చేసింది. ఈక్రమంలోనే 1996 సంవత్సరంలో అల్ ఉదైద్ ప్రాంతంలో వైమానిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని అమెరికాకు ఖతార్? కల్పించింది. ఇది పశ్చిమాసియాలో అమెరికాకు ఉన్న అతిపెద్ద వైమానిక స్థావరం. రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన వెంటనే డొనాల్డ్ ట్రంప్ తొలుత ఖతార్‌లో పర్యటించారు. నాలుగు నెలల క్రితమే జరిగిన ఈ పర్యటన సందర్భంగా ట్రంప్‌కు విలాసవంతమైన బోయింగ్ 747-8 విమానాన్ని ఖతర్ మహారాజు గిఫ్టుగా ఇచ్చారు. ఎగిరే రాజభవనంగా ఖ్యాతి గడించిన ఈ విమానం ధర దాదాపు రూ.3,500 కోట్లు ఉంటుంది. ఇంత భారీ గిఫ్టును పుచ్చుకున్న నాలుగు నెలల్లోనే ఖతార్‌ను ట్రంప్ ఖంగు తినిపించారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇక తాలిబన్లు, హమాస్ ప్రతినిధులు, ఇరాన్ ప్రతినిధులతో అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు చర్చలు జరపడానికి వారధిగా ఖతార్ వ్యవహరిస్తోంది. అటువంటి కీలక మిత్రదేశం ఖతార్ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ట్రంప్ వ్యవహరించారనే అభిప్రాయం వెలువడుతోంది. దీనివల్ల అరబ్ దేశాలకు అమెరికాపై నమ్మకం సన్నగిల్లుతుందని పలువురు పరిశీలకులు చెబుతున్నారు. ఎడమొహం పెడమొహంగా ఉండే ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ, తుర్కియే (టర్కీ) దేశాలు ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడిని ఖండించే విషయంలో ఐకమత్యాన్ని చూపడాన్ని కీలక పరిణామంగా అభివర్ణిస్తున్నారు. మిత్రదేశాలతో ట్రంప్ వ్యవహార శైలి అంచనా వేయలేని విధంగా ఉందని, ఈక్రమంలోనే భారత్‌లాగే ఖతార్ ఖంగుతినాల్సి వచ్చిందని అంటున్నారు.

దోహాలో హమాస్ ఆఫీసు ఏర్పాటుచేసింది అమెరికానే

వాస్తవానికి దోహాలో హమాస్ ప్రతినిధులు రాజకీయపరమైన ఆఫీసును నెలకొల్పడానికి అమెరికాయే 2012లో ఏర్పాట్లు చేసింది. పాలస్తీనాలోని తీవ్రవాద గ్రూపులతో చర్చలు జరిపేందుకు, వాటికి దోహా నుంచి సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేందుకు ఆనాడు అగ్రరాజ్యం ఈ ఏర్పాట్లను చేసింది. అయితే అకస్మాత్తుగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ దోహాలోని హమాస్ ప్రతినిధులను కూడా తన టార్గెట్‌లోకి చేర్చుకున్నారు. మంగళవారం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడిలో ఐదుగురు హమాస్ దిగువ స్థాయి ప్రతినిధులు చనిపోయారు. ఖతార్‌కు చెందిన ఓ పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారు. అది ముమ్మాటికీ ఇజ్రాయెల్ దాడే అని ట్రంప్ తేల్చి చెబుతున్నారు. అమెరికాకు సంబంధం లేదని అంటున్నారు. మరోసారి ఖతర్‌పై దాడి జరగనివ్వనని ట్రంప్ గొంతు చించుకుంటున్నారు.

ఇజ్రాయెల్ దాడిపై స్పందిస్తాం : ఖతార్

ఇజ్రాయెల్ దాడిపై తగిన విధంగా స్పందిస్తామని ఖతార్ ప్రకటించింది. దాడికి స్పందించేందుకు అవసరమైన అన్ని సైనిక వ్యవస్థలను సమాయత్తం చేస్తున్నామని వెల్లడించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిణామంతో హమాస్ ప్రతినిధులతో ఇజ్రాయెల్, అమెరికా చర్చల వ్యవహారం కీలక సమయంలో అటకెక్కింది. గాజాలో కాల్పుల విరమణ ప్రతిపాదనపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఖతార్‌కు ట్రంప్ నమ్మకద్రోహం చేశారనే పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## భారత్, మారిషస్ ఒకే కుటుంబం

భేటీ అయిన ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సురక్షితమైన, స్థిరమైన, సంపన్నమైన హిందూ మహాసముద్రం భారత్, మారిషస్ రెండింటికీ ఉమ్మడి ప్రాధాన్యమని మోదీ పేర్కొన్నారు.

**సార్వభౌమాధికారానికి చారిత్రక విజయం!**

భారత్ ఎల్లప్పుడూ హిందూ మహాసముద్ర ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా నిలుస్తుందని చెప్పారు. చాగోస్ ఒప్పందం ముగిసినందుకు మారిషస్ ప్రజలను ప్రధాని మోదీ అభినందించారు. అది సార్వభౌమాధికారానికి చారిత్రక విజయంగా అభివర్ణించారు. భారత్ ఎల్లప్పుడూ వలసరాజ్యాల నిర్మూలనకు, మారిషస్ సార్వభౌమత్వాన్ని పూర్తిగా గుర్తించడానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు.

**అత్యున్నత పురస్కారం అందుకున్న మోదీ**

రామ్‌గులాం ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన విచ్చేసిన ఆయన, 16 వరకు మన దేశంలో ఉండనున్నారు. తన పదవీకాలంలో భారత్?కు ఆయన రావడం ఇదే తొలిసారి. త్వరలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయోధ్య, తిరుపతిని సందర్శించనున్నారు. అయితే మోదీ, మార్చిలో మారిషస్‌ను సందర్శించారు. ఆ సమయంలో మారిషస్ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. తమ దేశ అత్యున్నత పురస్కారం ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్‌ను మోదీకి రామ్‌గులాం ప్రకటించారు. ఆ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు.

**ఈ విషయం తెలుసా?**

అయితే మరిషస్?లో ఎక్కువ మంది భారత సంతతి వ్యక్తులే ఉంటారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తారు. ఆ దేశానికి కష్టమొస్తే మొదట స్పందించేది మన దేశమే. పలు విపత్తుల్లో ఆపన్నహస్తం అందించింది. కొవిడ్ సమయంలో ఆ దేశానికి 13 టన్నుల ఔషధాలు, 10 టన్నుల ఆయుర్వేద మందులు పింపిణీ చేసింది. ఇండియన్ ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్‌ను అక్కడికి పంపించింది. అంతేకాదు, లక్షల వ్యాక్సిన్లను ఉచితంగా పంపించింది. మారిషస్ కూడా భారత్‌కు 200 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను విరాళంగా ఇచ్చింది. 2016లో మారిషస్‌కు భారత్ స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజ్ ప్రకటించింది. అక్కడ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్ట్, సుప్రీంకోర్టు భవనం, ఈఎన్‌టీ ఆస్పత్రి, సోషల్ హౌసింగ్ ప్రాజెక్ట్, విద్యార్థుల కోసం డిజిటల్ టేబుల్స్ కోసం రూ. 3వేల కోట్లు ప్రకటించింది. పలు ప్రాజెక్టుల కోసం మరో రూ.4వేల కోట్లు అప్పు రూపంలో ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇవేకాకుండా ఉపాధ్యాయ్ ట్రైనింగ్ సెంటర్, జవహర్‌లాల్ నెహ్రూ ఆస్పత్రి, సుబ్రమణ్య భారతి కంటి ఆస్పత్రి, నేషనల్ లైబ్రరీ, పోలీస్ అకాడమీ, రాజీవ్ గాంధీ సైన్స్ సెంటర్, స్వామి వివేకానంద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ ప్రాజెక్టులకు భారత్ ఆర్థిక సాయం చేస్తోంది.

## భారీ ఉగ్రకుట్ర భగ్నం

స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారంతో దేశవ్యాప్తంగా తనిఖీలు నిర్వహించిన ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఉగ్రవాద మాడ్యూల్‌కు సంబంధించి ముగ్గురిని అరెస్టు చేశారు. ముంబయిలో ఉండే అఫ్తాబ్, సుఫియాన్‌లను ఢిల్లీలో అరెస్టు చేశారు. అషర్ డానిష్‌ను ఝార?ండ్‌లోని రాంచీలో అరెస్టు చేశారు. హుజైఫా యమన్‌ను తెలంగాణలో, కమ్రాన్ ఖురేషీని మధ్యప్రదేశ్‌లో అరెస్టు చేశారు. ముష్కరుల నుంచి 'ఐఈడీ'ల తయారీకి వాడే ముడి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దేశీయంగా తయారు చేసిన పిస్టల్, లైవ్ మందుగుండు సామగ్రితో సహా హైడ్రోక్లోరిక్ ఆమ్లం, నైట్రిక్ ఆమ్లం, సల్ఫర్ పౌడర్, వైర్లు, ఎలక్ట్రానిక్ సర్క్యూట్లు, ల్యాప్ టాప్‌లు, మాస్కులు, ఫోన్లు, నగదు స్వాధీనం చేసుకున్నారు.

**పాకిస్థాన్‌కు హ్యాండ్లర్ల సూచనల ఆధారంగా పని చేస్తున్న ముష్కరులు!**

ఢిల్లీ స్పెషల్ సెల్ అరెస్టు చేసిన ఐదుగురు ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన హ్యాండ్లర్ల సూచనల ఆధారంగా పని చేస్తున్నారని ఢిల్లీ స్పెషల్ సెల్ అదనపు సీపీ ప్రమోద్ సింగ్ కుష్వాహా తెలిపారు. మొత్తం 11 మందిని విచారించిన తర్వాత ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ ఉగ్రవాద మాడ్యూల్‌లో ప్రధాన పాత్ర డానిష్‌ది అని ఢిల్లీ స్పెషల్ సెల్ అదనపు సీపీ తెలిపారు. ఇతడు పైకి ఓ ప్రొఫెషనల్ కంపెనీని నడుపుతున్నట్లు వ్యవహరిస్తాడని చెప్పారు. నిఘా వర్గాలకు అనుమానం రాకుండా సంప్రదింపులు జరిపేటప్పుడు కోడ్‌వర్డ్‌ల కింద %జజూూ% అని వాడుతారని తెలిపారు. అతడి ఉగ్రవాద ముఠా మాత్రం అంతర్గతంగా ఘజ్వా లీడరని పిలుస్తారని వివరించారు. డానిష్ తర్వాత రెండో కీలక వ్యక్తి అఫ్తాబ్ అని అతడి పని వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని చంపడమని పేర్కొన్నారు. ఈ ముష్కరులు ఉగ్రవాదానికి బాగా ఆకర్షితులయ్యారని చెప్పారు.

ఈ ఉగ్రవాద గ్రూపునకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేశాం. ఈ ఉగ్రవాద ముఠాను పాకిస్థాన్ నుంచి హ్యాండిల్ చేస్తున్నారు. ఇది ఒక ప్యాన్ ఇండియా టెర్రర్ మాడ్యూల్. ఇందులో కీలక వ్యక్తి డానిష్. ఈ ఐదుగురి వయస్సు 20 నుంచి 26 సంవత్సరాల మధ్య ఉంటుంది. ఇందులో డానిష్ అనే ఉగ్రవాది ఝార?ండ్‌లో ఉంటాడు. ఝార?ండ్‌లో అతడి వద్దనే అధికంగా వస్తువులను స్వాధీనం చేసుకున్నాం. పాకిస్థాన్ హ్యాండ్లర్లతో డానిష్ సంప్రదింపులు జరిపాడు. డానిష్ తర్వాత రెండో కీలక వ్యక్తి అఫ్తాబ్. ముంబయికి సమీపంలోని థానేలో ఉంటాడు. మాంసం వ్యాపారం చేస్తాడు. వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని చంపడం అతడి పని."

ప్రమోద్ సింగ్ కుష్వాహా, ఢిల్లీ స్పెషల్ సెల్ అదనపు సీపీ

దేశంలో భారీ ఉగ్ర కుట్రకు ప్రణాళిక రచిస్తుండగా వీరంతా పట్టుబడ్డారని ఢిల్లీ పోలీసులు చెప్పారు. ఉగ్రవాదుల వద్ద స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాల నుంచి డేటా సేకరణ జరుగుతోందని తెలిపారు. ఉగ్రవాదులకు అంతర్జాతీయంగా ఉన్న సంబంధాలపై విచారణ జరుగుతున్నట్టు చెప్పారు.

## లిక్కర్ స్కామ్‌లో సిట్

లిమిటెడ్ కంపెనీలు ఏర్పాటుచేశారు. ఇవన్నీ 2020, 2021, 2022ల్లో ఏర్పాటైనవే. ఆయన ఆయా కంపెనీల్లో రెండు, మూడేళ్లు డైరెక్టర్‌గా కొనసాగి, వైఎస్సార్సీపీ అధికారంలో ఉండగానే వైదొలిగారు. మద్యం ముడుపుల సొమ్ము మళ్లింపు కోసమే ఈ కంపెనీలు ఏర్పాటుచేసినట్లు అనుమానిస్తున్న సిట్, అసలీ సంస్థలు ఎందుకు పెట్టారు? ఏయే కార్యకలాపాలు నిర్వహించారు? వైఎస్సార్సీపీ హయాంలో ఎంత లావాదేవీలు జరిపారు? వాటి బ్యాంకుఖాతాల్లోకి సొమ్ములు ఎక్కడి నుంచి వచ్చాయి? వారి ఆదాయపన్ను వివరాల్ని సిట్ సేకరించింది. ఈ కంపెనీల నుంచి డైరెక్టర్‌గా ఎందుకు వైదొలిగారనే కోణంలోనూ వివరాలు సేకరించింది. సునీల్‌రెడ్డి 2019-24 మధ్య దుబాయ్‌లో భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్లు, పెట్టుబడులు పెట్టినట్లు సిట్ గుర్తించింది. ఈ సొమ్ము సునీల్‌రెడ్డికి ఎక్కడి నుంచి వచ్చింది? హవాలా ద్వారా తరలించారా? దాని మూలం ఎక్కడనే కోణంలో కొన్ని వివరాలు రాబట్టింది. మద్యం ముడుపుల సొమ్ముతో సంబంధంపైనా వివరాలు సేకరించింది. గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట పెద్ద ఎత్తున అనుమానాస్పద, అక్రమ లావాదేవీలు జరిగినట్లు సిట్ గుర్తించింది. హైదరాబాద్‌లో బంజారాహిల్స్ రోడ్ నంబర్-3లో స్నేహహౌస్, బంజారాహిల్స్ రోడ్‌నంబర్-2 సాగర్ సొసైటీ, కాటేదాన్, కమలాపురి కాలనీల చిరునామాలతో సునీల్‌రెడ్డి డైరెక్టర్‌గా ఉన్న కంపెనీల్లో సోదాలు చేశారు. విశాఖపట్నం వాల్తేర్ రోడ్‌లోని వెస్ట్ వింగ్ అపార్ట్‌మెంట్ చిరునామాతో ఉన్న కంపెనీల్లోనూ సోదాలు చేశారు. ఆర్.ఆర్.గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్,గ్రీన్‌స్మార్ట్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రీన్‌టెక్ ఇంజినీరింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్‌టెల్ ఎంటర్‌ప్రైజస్ ఎల్‌ఎల్‌పీ, గ్రీన్‌కార్ట్ మీడియా ఎల్‌ఎల్‌పీ,వ యోలేట ఫర్నిచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గ్రీన్‌స్మార్ట్ వెంచర్స్ ఎల్‌ఎల్‌పీ, జెన్సిస్ పెట్రోకెమికల్స్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు సునీల్ రెడ్డి డైరక్టర్?గా ఉన్నారని సిట్ గుర్తించింది. మరోవైపు మద్యం కుంభకోణం కేసులో మధ్యంతర బెయిల్? గడువు ముగియటంతో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో లొంగిపోయారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేసేందుకు మిథున్‌రెడ్డికి కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. బెయిల్ గడువు ముగియటంతో ఈ రోజు మిథున్‌రెడ్డి జైలులో లొంగిపోయారు. మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మిథున్‌రెడ్డి జులై 20 నుంచి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## అధికారుల చర్యలు

చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించారు. వాహనాలు, ఇతర సదుపాయాలను సమకూర్చాలని మంత్రి ఆదేశించారు. సిమికోట్‌లో చిక్కుకున్న 12 మందిని ప్రత్యేక విమానంలో అధికారులు ఉత్తర్‌ప్రదేశ్ సరిహద్దు సమీపంలో ఉన్న నేపాల్ గంజ్ ఎయిర్‌పోర్ట్‌కు తరలించారు. అక్కడి నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లో లఖ్‌నవూ చేరుకోనున్నారు. లఖ్‌నవూ నుంచి హైదరాబాద్‌కు విమానంలో తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి నారా లోకేశ్? చొరవతో నేపాల్?లోని పోఖ్రాలో చిక్కుకున్న 10 మంది తెలుగు పౌరులు ప్రత్యేక విమానంలో కాఠ్‌మాండూ బయలుదేరినట్లు అధికారులు తెలిపారు. వారంతా కాఠ్‌మాండూ నుంచి విశాఖ బయలుదేరే ఇండిగో విమానంలో రాష్ట్రానికి చేరుకున్నారు. కాఠ్‌మండూ సమీపంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడానికి అధికారులతో సమన్వయం చేసి లోకేశ్ ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. నేపాల్‌లో చిక్కుకున్న వారు రాష్ట్రానికి సురక్షితంగా తిరిగివచ్చి ఇళ్లకు చేరే వరకూ సంబంధిత అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించిన విషయం తెలిసిందే. నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై మంత్రి నారా లోకేశ్ రెండో రోజులు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి సహచర మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్‌తో కలిసి అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని లోకేశ్ మంత్రులను, సంబంధిత అధికారులను ఆదేశించారు. **సీఎం అభినందనలు :** నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించే పని విజయవంతంగా పూర్తయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వారిని వారి కుటుంబాలతో క్షేమంగా కలిపారని తెలిసి సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సత్వర వేగవంతమైన సహాయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేశ్? నేతృత్వంలో అనిత, దుర్గేష్?లతో కూడిన బృందం ఆర్టీజీఎస్ కేంద్రంగా ఏపీ భవన్?ను సమన్వయం చేస్తూ చేసిన కృషిని అభినందించారు. మన ప్రజలు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటంలో వారి అవిశ్రాంత ప్రయత్నం, సత్వర స్పందన ప్రశంసనీయమని అన్నారు.

## మరింత బాధ్యతను పెంచింది

సభ్యుడిగా, సెక్రటరీ ఎక్స్ అఫీషియోగా ఆయనతో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆలయం వెలుపల నూతన ఈవో మీడియాతో మాట్లాడారు.

**ఇతర రాష్ట్రాల రాజధానుల్లోనూ శ్రీవారి ఆలయాలు! :** ఈ క్రమంలో ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర్వులు వెలువడిన అనంతరం సీఎంను కలిసి సలహాలు తీసుకున్నట్లు వివరించారు. ఏడాదిగా లడ్డూ, అన్నప్రసాదాల్లో నాణ్యత మెరుగుపడిందని అన్నారు. శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపైనా దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లోనూ శ్రీవారి ఆలయాలు నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవలు మరింత మెరుగుపరుస్తామని ఆయన తెలిపారు. టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, ప్రశాంతి, సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనిల్‌కుమార్ సింఘాల్ మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు మూడు సంవత్సరాల నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని ఆయన చెప్పారు. గత సంవత్సరం నుంచి లడ్డూ, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

**కాలినడకన తిరుమల చేరుకుని:** బాధ్యతల స్వీకారానికి ముందు అనిల్‌కుమార్ సింఘాల్ అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. నడకమార్గంలో భక్తులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి అతిథిగృహం వద్ద నూతన ఈవోకు అదనపు ఈవో వెంకయ్యచౌదరి స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడును సింఘాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పూర్వ ఈవో శ్యామలరావును ఛైర్మన్ సత్కరించారు. టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

**అలిపిరి మార్గంలో భక్తుల భద్రతకు శాశ్వత చర్యలు – తుది నిర్ణయం తీసుకోనున్న టీటీడీ**

మరోవైపు ఆధునికీకరించిన తిరుపతి ప్రెస్ క్లబ్‌ను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుమల తిరుపతి దేవస్థాన పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. స్వప్రయోజనాలు, వ్యక్తిగత దూషణలకు సంబంధించిన వార్తలకు ప్రాధాన్యత ఇవ్వకూడదని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ట పెంచేలా కథనాలు చేయాలని, తప్పుడు వార్తలను ప్రోత్సహించవద్దన్నారు.

### ప్రమాద భరిత స్తంభాలను

# మారుస్తున్న విద్యుత్ సిబ్బంది



**చిడికాడ, ప్రజలకి చేరువ ప్రతినిధి**

మండలంలో ప్రమాదభరసంగా ఉన్న విద్యుత్ స్తంభాలను సకాలంలో మార్చేందుకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. చీడికాడ మండల విద్యుత్ ఉపకేంద్ర అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ వెంకట్రావు ఆదేశాల మేరకు, లైన్ ఇన్స్పెక్టర్ భూషణరావు, మండల లైన్మెన్ వరహాలు, జేఎల్ఎం కామేశ్వరరావు పర్యవేక్షణలో విద్యుత్ కాంట్రాక్టర్ శేషగిరిరావు అప్పలరాజు పురం గ్రామంలో బద్దర్రావు కొట్టు సమీపంలో ఒరిగి ఉన్న స్తంభాలను, శిథిలావస్థకు చేరిన స్తంభాలను మార్పు చేస్తున్నారు. గురువారం మండలంలో ఒకపక్క వర్షం కురుస్తున్న మరోపక్క విద్యుత్ సిబ్బంది స్తంభాలను మార్చారు. వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలగకుండా వర్షాలను సైతం లెక్కచేయకుండా స్తంభాలను మార్చి విద్యుత్ సరఫరాకు ఇబ్బంది కాకుండా చేసిన విద్యుత్ సిబ్బందిని పలువురు అభినందిస్తు న్నారు. వాతావరణ పరిస్థితులను సైతం పట్టించుకోకుండా వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసేందుకు మండల విద్యుత్ ఏఈ తీసుకుంటున్న చర్యలపై పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

### గురువాజిపేట జెడ్పి హై స్కూల్‌లో

# భోజనశాలకు శంకుస్థాపన



**కనిగిరి, ప్రజలకి చేరువ :** కనిగిరి మండలం గురవాజీపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనర సింహారెడ్డి భోజన శాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభ అవార్డులు ప్రధానోత్సవం, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, మరింత ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.

## ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా రాజబాబు



**ప్రకాశం, ప్రజలకు చేరువ ప్రతినిధి :** రాష్ట్రప్రభుత్వం గురువారం చేపట్టిన జిల్లా కలెక్టర్ల బధిలలో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ గా రాజాబాబును నియమిం చారు. ప్రస్తుత కలెక్టర్ తమీమ్ అన్సారీయా ను గుంటూరు జిల్లాకు బదిలి చేసినట్లు సమాచారం. రాజాబాబు ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా త్వరలో భాద్యతలు స్వీకరించనున్నారు.

## పర్యావరణ సహితంగా జీవిద్దాం

### ప్రకృతిని ప్రేమిద్దాం.. ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి



**కందుకూరు, ప్రజలకి చేరువ :** వృక్షాలను, ప్రకృతిని పరిరక్షించుకోవడం వల్ల మానవజాతి సుభిక్షంగా ఉంటుందని, టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి అన్నారు. గురువారం జాతీయ అరణ్య దినోత్సవాన్ని పురస్క రించుకొని కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వృక్షో రక్షితి రక్షితః అనే సూక్తిని ఆచరించాలన్నారు. మానవుని విచక్షణారహిత పర్యావరణ విధ్వంస ఫలితమే, ప్రకృతి కన్నెర్ర చేయడానికి ప్రబల కారణమని షేక్ నాగూర్ వలి తెలి పారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే. హజరత్తయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఫ్లెక్సీలు, ప్లకార్డులు, విద్వేషపూరిత వ్యాఖ్యలు

# అనుచిత పదజాలంపై కఠిన చర్యలు

**డిజైన్ చేసే వారికి, ప్రజలకు, ప్రింటింగ్ ప్రెస్‌కి హెచ్చరిక : ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**




**ప్రకాశం, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ఇటీవల కాలంలో ప్రకాశం జిల్లాలో ఫ్లెక్సీ పోస్టర్స్ ప్లకార్డుల రూపంలో కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు, సమాజంలో వర్గాల మధ్య విద్వేషాలను రేకెత్తించే విధమైన భాష ప్రయోగం, అసభ్య కర వ్యాఖ్యలు కనిపించడం నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ పలు సూచనలు తెలియజేసింది. శాంతిభద్రతలను పరిరక్షించేందుకు, మతసామరస్యాన్ని కాపాడటానికి ఈ విధమైన ప్రవర్తనను నేరంగా పరిగణిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో, ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ కిందివిధంగా ఫ్లెక్సీ డిజైన్/ప్రింటింగ్ సంస్థలకు మరియు ప్రజలకు పలు సూచనలు తెలియజేశారు. ఫ్లెక్సీలలో కుల,మత, సామాజిక వైషమ్యాలను రెచ్చగొట్టే విధంగా ఎటువంటి విషయాలు ఉండరాదు. ఫ్లెక్సీ పోస్టర్లలో ఎటువంటి వర్గ విద్వేషాలను ప్రోత్సహించే పదాలు, వ్యాఖ్యలు ఉండరాదు. వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం, ఇతరుల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు ఫ్లెక్సీలలో వాడితే అది నేరంగా పరిగణిం చబడుతుంది. అలాంటి ఫ్లెక్సీలకు బాధ్యత వహించిన వ్యక్తిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరుగు తుంది. ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు బాధ్యతా యుతంగా వ్యవహరించాలి. విచక్షణ లేకుండా ఎటువంటి ఫ్లెక్సీ అయినా ముద్రించడం ద్వారా, ప్రజా శాంతి భద్రతలకు, వివాదాస్పద విషయాలకు మద్దతుగా నిలబడే డిజైనర్లు, ప్రింటింగ్ సంస్థలు కూడా చట్టపరంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. వారు నేరంతో సహకరించిన వారిగా పరిగణించబడి, సంబంధిత చట్ట సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వారి దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుంది. జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని భంగం చేయాలనే ఉద్దేశంతో ఫ్లెక్సీలు రూపొందించి, మత విశ్వాసాలను కించపరిచేలా ఉండే పదజాలం వినియోగించడం లేదా రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలకు మార్గం వేయడం సరైనది కాదు. ఇలా ప్రవర్తించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవ డం జరుగుతుంది. ఫ్లెక్సీ రూపకల్పన చేసే ప్రతి డిజైనర్, ముద్రణ సంస్థ తమ బాధ్యతను గుర్తుంచుకోవాలి. కస్టమర్ అడిగినదాన్ని ప్రింట్ చేయకూడదు. ప్రతి పదం, ప్రతి వాక్యం పర్యవసానాలను కలిగి ఉంటుంది. సామాజిక చైతన్యం కలిగి ఉండే అంశాలను మాత్రమే ప్రచారం చేయాలి కానీ, ఇతరులను ఉద్దేశపూర్వకంగా నిందించే విధంగా ఉండకూడదు. అలాగే, యువత, రాజకీయ కార్యకర్తలు, సంఘ సంస్థలు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. తమ అభిప్రాయాలను వ్యక్తీకరించే టప్పుడు శాంతియుత మార్గాలు ఎంచుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియాలో కూడా ఇలాంటి ఫ్లెక్సీలను షేర్ చేయడం, వాటిని ప్రోత్సహించడం వంటి చర్యలు కూడా నేరాలలోకి వస్తాయని గుర్తించాలి. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలి. శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అత్యవసరం. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవున్నారు.

# గ్రామ సభలో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలి

**కరేడు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** ఇండోసోల్ కు మా భూములు ఇవ్వం- మా గ్రామాన్ని ఖాళీ చేయం అని కరేడు ఉప్పరపాలెం గ్రామ దళితులు గురువారం కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ కి వినతి పత్రం సమర్పించారు. దళిత కాలనీవాసులు, మహిళలు ఈ సందర్భంగా తమ గోడును సబ్ కలెక్టర్ కి తెలిపారు. మార్చి 25, న జీవో నంబర్ 43 ద్వారా మా కరేడు పంచాయితీలో 8348 ఎకరాల భూములను, జూన్ 21,న ఉప్పరపాలెం దళిత కాలనీ, రామకృష్ణాపురం పొట్టేనుగుంట గిరిజన సంఘాలను ఖాళీ చేయాలని నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. దీనిని మేమంతా వ్యతిరేఖిస్తున్నాము. "మా భూములు మా ఇళ్ళు ఇండోసోల్ కి ఇవ్వమని జూలై 4, న జరిగిన గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం చేసింది. దీనికి వ్యతిరేఖంగా కరేడు పంచాయితీ కార్యదర్శి తమ సచివాలయ సిబ్బందితో మూడు గ్రామాలు వచ్చి ఇంటింటి సర్వే చేయడం, ఇంటి కొలతలు అకౌంట్ నంబర్ వివరాలతో పాటు సంతకాలు కూడా తీసుకోవడం చేస్తున్నారన్నారు "ఇండోసోల్ కు ఇళ్ళు ఇవ్వకపోతే బలవంతంగా అయినా తీసుకుంటారు. ఇవ్వని వారి ఇళ్ళు జెసిబితో కూలదోస్తారు ఇవ్వని వారిపై పోలీస్ కేసులు పెడతారు." అని మా గ్రామంలో వచ్చి బెదిరిస్తున్నారనీ. మా గ్రామానికి చెందిన చాలా మంది విద్యా ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాలలో ఉండడం మేము లేని సమయంలో తల్లిదండ్రులను బయపెట్టి బలవంతంగా సర్వే చేయడం అన్యాయంనన్నారు. ఇండోసోల్ కు మా ఇళ్ళు భూములు ఇవ్వము. మా గ్రామం ఎట్టిపరిస్థితులల్లో ఖాళీ చేయము. ఇండోసోల్ కొరకు మా గ్రామాన్ని తరలించేందు ఎటువంటి అధికారిక చర్యలు మా గ్రామంలో చేపట్టరాదు. మేము ఇండోసోల్ కు పరిశ్రమ



ఏర్పాటుకు అబివృద్ధికి వ్యతిరేఖం కాదు. అబివృద్ధి పేరుతో అబివృద్ధి చెందిన పచ్చిని మా కరేడు గ్రామాన్ని విచ్చిన్నం చేయడాన్ని వ్యతిరేఖిస్తున్నాము. కనుక పంటలు పండని బీడు భూములు జిల్లాలో వేల ఎకరాలు ఉన్నాయి. అక్కడ ఈ ఇండోసోల్ నిర్మించి మా కరేడు గ్రామాన్ని ఇక్కడ ఉన్న పచ్చని పర్యావరణాన్ని, మా సంతోషకరమైన జీవన విదానాన్ని ఇలాగే ఉచాలి. మా గ్రామంలో ఉన్న 30యాక్ట్ ను, రైతులు ప్రజలపై మాకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలనీ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉప్పరపాలెం గ్రామస్తులు గంజి చిన కోటేశ్వరరావు, గంజి ప్రసాద్, గంజి అభిషేక్, గంజి శ్రీను, కొట్టే మాలకొండయ్య, గంజి రమణమ్మ, పిచ్చమ్మ, తోపాటు ప్రజా సంఘాల నాయకులు జీవీబీ కుమార్, జి వెంకటేశ్వర్లు,వీసం. విజయ్,సిఎస్ సాగర్, ఆర్ మోహన్,కే నాంచార్లు, ఎం సుభాను, ఉప్పరపాలెం దళితులకు, కరేడు రామకృష్ణాపురం గిరిజనులు కత్తి కొండయ్య, యేసు రాణి, సురేంద్ర, శిరీష,అర్చన సంఘీభావం తెలిపారు.

# హామీలు విస్మరించడం చంద్రబాబు నైజం

### వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల





**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి :** ఎన్నికలకు ముందు అలివిమాలిన హామీలు ఇవ్వడం, అధికారంలోకి రాగానే విస్మరించడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ధ్వజమెత్తారు. పామూరు మండలం మార్కోండపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అధ్యక్షతన,బీవీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో వందలాది హామీలిచ్చి ఒకటి అరా అరకొరగా హామీలు చేసి అన్ని హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు నమ్మిన ప్రతిసారి వారిని నిలువునా మోసం చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిందన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఇంటింటికి తిరిగి కూటమి నాయకులు ఫోటోలు వేసుకుని బాండ్లు పంపిణీ చేసారని, ఆ బాండ్లలో ఉన్న అంశాలను ఎవరైనా ప్రశ్నిస్తే, ప్రశ్నించిన వారిపై అరెస్టులు, అసత్య ప్రచారాలు,, కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం సర్వసాధారణ మైందని విమర్శించారు. అన్నదాతకు ఎరువుల కొరత,పండించిన పంటకు మద్దతు ధర లేదన్నారు. పొగాకు రైతులను, మిర్చి రైతులను చంద్రబాబు చేసిన మోసం వారు జీవితంలో మరిసిపోరన్నారు. రాష్ట్రంలోని రైతులను చంద్రబాబు అన్నివిధాలా నాశనం చేశారని, ఆర్బీకేలు లేవు,ఉచిత పంటల బీమా లేదని,రైతులకు సున్నా వడ్డీ పథకం లేదని ఆయన మండిపడ్డారు. కూటమి దౌర్జన్య పాలనకు చరమగీతం పాడాలంటే వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్ ను సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం "బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ " క్యూఆర్ కోడ్ ను ఇంచార్జి దద్దాల నారాయణ, నాయకులు ప్రజలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,షేక్ చాంద్ బాష, షేక్ నాయబ్ రసూల్,జొన్నలగడ్డ గోవిందయ్య,షేక్ గయాజ్, శ్రీరామ శ్రీనివాసులు,ఆవుల భాస్కర్ రెడ్డి, కటికల వెంకటరత్నం,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,ఎలిక అచ్చయ్య,షేక్ కాలేషా,వెలుతుర్ల తిరుపతి రెడ్డి,బోడే వెంకటేశ్వరరెడ్డి, భూంపల్లి నాగార్జున రెడ్డి,రాగిపిండి సత్యం రెడ్డి,పుట్లూరి అంబారెడ్డి,పెయిల రమణయ్య,అరవ మాలకొండయ్య,మట్లే నారాయణ,చాతల రమణయ్య,కాకునూరి బాలకృష్ణ,నందిరెడ్డి సుబ్బారెడ్డి,కాకర్ల కృష్ణ, కాకర్ల శ్రీను, భూంపల్లి వెంకటేశ్వర్లు,దుద్దుకూరి వెంకటేశ్వర్లు, పరిశపోగు యోహాను, ఇండ్ల నందకిషోర్, పుట్లూరి బాల అంకయ్య, పిన్నిక నాగరాజు, రాగిపిండి అంకిరెడ్డి,భూంపల్లి బ్రహ్మారెడ్డి, వెలుతుర్ల అశోక్ రెడ్డి,రాగిపిండి తిరుపతి రెడ్డి, మాదాల రమణయ్య, పుట్లూరి రమణారెడ్డి,రాగిపిండి అంకయ్య, ఇండ్లూరి సాల్మన్,రావుల మాలకొండ్రురాయుడు, పుట్లూరి మహేంద్ర, నక్కా నాగేష్,భూంపల్లి రాజశేఖర్,దేవిరెడ్డి అంజమ్మ, దేవిరెడ్డి జయమ్మ,భూంపల్లి మల్లేశ్వరి, రాగిపిండి తిరుపతమ్మ, వెలుతుర్ల రోశమ్మ, వెలుతుర్ల ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

### అసభ్యకరంగా ప్రవర్తించిన

# వ్యక్తికి జైలు శిక్ష

### మీడియాకు తెలిపిన ఎస్పీ దామోదర్




**ప్రకాశం, ప్రజలకు చేరువ :** బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.15 వేలు జరిమానా ఒంగోలు పోక్సో కోర్టు బుధవారం విధించిందని జిల్లా ఎస్పీ దామోదర్ మీడియాకు తెలిపారు. 2022 వ సంవత్సరంలో కొమరోలు మండలానికి చెందిన మైనర్ బాలిక ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేరు సమయాన్ని చూసి బాలిక నోరు మూసి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాలిక తల్లి గమనించి కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. తర్వాత బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పూర్తి సాక్షాదారులను కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి నిందితుడికి జరిమానా జైలు శిక్ష విధించినట్లు ఎస్పీ తెలిపారు.

# పొదిలిలో నకిలీ విలేకర్లు

### పోలీసుల అదుపులో ఓ నకిలి విలేకరి ?

### పరారిలో మరో ఇద్దరు గాలిస్తున్నపోలీసులు

### విజయవాడ వ్యక్తులుగా గుర్తించిన పోలీసులు




**పొదిలి ప్రజలకుచేరువ ప్రతినిధి**

పొదిలి పట్టణంలో నకిలీ విలేకర్లు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. పొదిలిలో నకిలీ విలేకర్లు ఎవరా అని స్థానిక మీడియా ప్రతినిధులు సైతం ఉలిక్కి పడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం పొదిలి పట్టణంలోని ఒక ప్రైవేటు ప్రథమ చికిత్స వైద్యశాలకు ముగ్గురు వ్యక్తులు వచ్చి ప్రాథమిక వైద్యున్ని నీకు కనీస అర్హతులు లేకుండా వైద్యం ఎలా చేస్తున్నవని నీమీదా మా ఛానెల్ లో న్యూస్ ఇస్తామని బెదిరించడంతో సదరు వైద్యుడు వారికి గట్టిగా బుద్ధి చెప్పి పోలీసులకు అప్పగించే సమయంలో ఇద్దరు పారిపోగా ఒక వ్యక్తిని మాత్రం స్టేషన్ కు ఒప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం. సదరు విలేకర్లు విజయవాడకు చెందిన యుట్యూబ్ చానెల్ విలేకర్లుగా పోలీసులు గుర్తించారు. దొరికిన నకిలీ విలేకరీ నుండి పూర్తి సమాచారం పోలీసులు శేఖరిస్తున్నారు. అయితే ఈ సంఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

### పేదలకు

# ఉచిత వైద్యమే ధ్యేయం


### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, ప్రజలకు చేరువ ప్రతినిధి : ఖ**

పేదలకు ఉచిత వైద్యం అందించటమే ముఖ్య ధ్యేయమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలోని 11వ వార్డు దేవాంగ నగర్ నందు సుమారు కోటి 40 లక్షలతో నిర్మించుచున్న అర్బన్ హెల్త్ సెంటర్ ను గురువారం మున్సిపల్ చైర్మన్ పరిశీలించి నాణ్యత లోపరహితంగా పనులు త్వరగా పనులు పూర్తి చేసి త్వరలో స్థానిక శాసనసభ్యుల చేతులమీదుగా ప్రారంభించే విధంగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా నిర్మించే అర్బన్ హెల్త్ సెంటర్ ఈ ప్రాంత పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని చాలా కాలంగాపేద ప్రజలు ఎదురుచూస్తున్నారని కావున అర్బన్ హెల్త్ సెంటర్ ప్రజలకు దేవుడిచ్చిన వరం లా భావించాలన్నారు. ఈ ప్రాంతం పూర్తిగా పేద ప్రాంతం కావున ఈ ప్రాంతంలో అర్బన్ హెల్త్ సెంటర్ చాలా అవసరమని ఆ అవసరాన్ని గుర్తించి అప్పటి ప్రభుత్వంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో రెండు ఆరోగ్య కేంద్రాలను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేద ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆరోగ్య వంతులుగా మారుతారని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఈ యొక్క ఆరోగ్య కేంద్రతో పాటు ఇందిర కాలనీ లో మరో ఆరోగ్య కేంద్ర పనులు జరుగుతున్నాయని దాన్ని కూడా త్వరలో ప్రారంభించి ఆ ప్రాంత ప్రజలకు ఆరోగ్యపరంగా అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మాధవరావుఏమిని టీస్ కార్యదర్శి షంషీర్,వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫుద్దీన్ కాంట్రాక్టర్లు అహ్మద్ స్థానిక నాయకులు రసూల్, నారాయణ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎస్ పురం ఎస్సైపై
# చర్యలు తీసుకోవాలి
### సిపియం జిల్లా కార్యదర్శి జీవి కొండారెడ్డి


మహారాజశ్రీ గౌరవనీయులైన
ప్రకాశం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి దివ్య సముఖమునకు
తమ విధేయుడు ప్రకాశం జిల్లా సిఎస్.పురం మండలం సిఎస్.పురం గ్రామ నివాసి
ఊసా వెంకటసుబ్బయ్య కుమారుడు వెంకటేశ్వర్లు అను నేను రాసుకున్న కంప్లైంట్.

విషయము : సిపిఎం నాయకుడినైన నాపై దౌర్జన్యం చేసి తిట్టి, కొట్టిన సిఎస్.పురం ఎస్ఐపై చర్య తీసుకొనుట గురించి.

అయ్యా !


నేను గత 28సంవత్సరములు నుండి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్టు) సిపిఎం పార్టీలో పనిచేస్తున్నాను. ప్రస్తుతం సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడిగా నేను బాధ్యతలు నిర్వహిస్తున్నాను. తేదీ 30.8. 2025న సాయంత్రం నాలుగు గంటల సమయంలో గణేష్ నిమజ్జనం చేసుకొనుటకు పోలీసుల పర్మిషన్ కోసం గుంత చిన్నంపల్లి గ్రామస్తులు కోటగిరి నాగేంద్ర, ఉల్లిపాయల సుబ్బరాయుడు అను ఇద్దరు డీజే పర్మిషన్ కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్ళగా స్టేషన్ లో ఉన్న చంద్రా నాయక్ అనే కానిస్టేబుల్ రూ.20వేలు లంచం ఇస్తే గాని పర్మిషన్ ఇవ్వను అని అన్నట్లుగా గుంత చిన్నంపల్లి గ్రామస్తులు ఆ విషయం నాకు చెప్పారు. నేను పోలీస్ స్టేషన్ కు వెళ్లి కానిస్టేబుల్ చంద్ర నాయక్ ను పర్మిషన్ కోసం లంచం అడిగారు అంట ఎందుకు అని ప్రశ్నించాను. అందుకు కానిస్టేబుల్ మండలం మొత్తం ఒక రూల్ అయితే మీకు ఒక్కరికి ఒక రూలా ఇక్కడ రూలు మాట్లాడకూడదు మీరు రూలు మాట్లాడితే మేము కూడా రూల్ ప్రకారం పోవలసి వస్తుందని అన్నాడు. కార్యక్రమం నిర్వాహకులు రూల్ ప్రకారం పోతాం అంటున్నారు కదా మీకు ఇబ్బంది ఏంటి అని నేను కానిస్టేబుల్ చంద్ర నాయక్ తో అన్నాను. అన్నీ రూల్ ప్రకారమే జరుగుతున్నాయా ఆర్టీసీ బస్సులో లేడీస్ కు కేటాయించిన సీట్లలో లేడీసే కూర్చుంటున్నారా మగవారు కూర్చోవడం లేదా అని తిరిగి నన్ను ప్రశ్నించాడు నేనైతే మహిళలను గౌరవిస్తాను మహిళల సీట్లలో కూర్చోను అని తిరిగి సమాధానం చెప్పాను. వెంటనే కానిస్టేబుల్ ఎస్సై గారికి ఫోన్ చేసి ఎస్సై గారితో ఫోన్లో ఏదో మాట్లాడి తర్వాత ఆ ఫోను నా చేతికిచ్చి ఎస్సై గారు మాట్లాడుతారు అన్నాడు. నేను ఫోన్ తీసుకున్న వెంటనే ఎస్ఐ గారు ఏంటి రూల్ మాట్లాడుతున్నావంట రూల్ మాట్లాడితే మేము కూడా రూల్ ప్రకారం పోవలసి వస్తుంది. పాటకచేరి చేసేవారు, డీజే పెట్టేవారు, కార్యక్రమం నిర్వహించే నిర్వాహకులు అందరూ పోలీస్ స్టేషన్ కు వచ్చి బైండోవర్ కావాల్సి ఉంటుంది ఇంత అవసరమా అని నన్ను బెదిరించాడు. అందుకు నేను వాళ్ళందరినీ మీకు బైండోవర్ చేయిస్తామని నిర్వాహకులు అంటున్నారు కదా సార్ మీకు లంచం ఎందుకు ఇవ్వాలి అని అనగా నీవేంటి ఎక్కువలు పడుతున్నావు నీ సంగతి తేలుస్తాను అని ఫోన్లో బెదిరించాడు వెంటనే నేను నా వద్దనున్న ఫోను కానిస్టేబుల్ చంద్ర నాయక్ కు ఇచ్చాను.

ఐదు నిమిషాల తర్వాత ఏంటి పర్మిషన్ ఇస్తున్నారా లేదా ఏ విషయం చెప్పండి అని నేను, గుంత చిన్నంపల్లి గ్రామానికి చెందిన వారిద్దరూ కానిస్టేబుల్ చంద్ర నాయక్ తోటి అనగా మరలా ఎస్సై గారి తోటి చంద్రనాయక్ మాట్లాడి పరిమిషన్ పేపర్లు ఇచ్చి మీరు సీఐ గారి దగ్గర డీఎస్పీ గారి దగ్గర కు వెళ్ళి పర్మిషన్ తీసుకోమని గ్రామస్తులకు చెప్పగా వారు ఆ పేపర్స్ తీసుకొని సిఐ గారి దగ్గరకు పర్మిషన్ కోసం వెళుతుండగా

**సిఎస్ పురం/కనిగిరి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** సిపిఐ (ఎం) జిల్లాకమిటి సభ్యులు, సి ఎస్ పురంమండలం లో ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న ఊసా. వెంకటేశ్వర్లు పై స్థానిక ఎస్సై దాడి చేసి అవమానపరచడాన్ని సిపిఐ(ఎం) తీవ్రంగా నిరసిస్తున్నది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సంబంధిత ఎస్సై పై కఠిన చర్య తీసుకోవాలని సిపిఐ (ఎం )డిమాండ్ చేస్తున్న ది. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి నిరసన కార్యక్రమాలు చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి ప్రకటించారు. సిఎస్పురం ఎస్ఐ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా లంచాలు వసూలు చేస్తుంటే పార్టీ దృష్టికి రాగా ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకురావడం అయినది. అలాగేగాక భూ వివాదంలో బాధితుడికి న్యాయం చేయమని కోరడానికి సిపిఐఎం ప్రతినిధి బృందం ఎస్సై దగ్గరికి వెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించకపోక సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు ను చొక్కా పట్టుకోవడం, దూషించడం, కానిస్టేబుల్ ద్వారా బయటికి నెట్టివేయడం జరిగింది. ఈ చర్యలు పోలీస్ నిబంధనలకు భిన్నంగా ఉన్నాయి. ప్రజల హక్కులను హరించడమే. రాజకీయ పార్టీల ను, ప్రజా ఉద్యమకారులను అవమానించడం, అణచివేయడమేన న్నారు. ఈ చర్యలను యావన్మంది ప్రజాతంత్ర వాదులు ఖండించాలన్నారు.

# ఆ ఇద్దరికి పవర్ లేదు

### ప్రజా క్షేత్రంలో గెలిచారు కాని అధికారంలో ఓడిపోయారు
### దర్శి, వైపాలెం నియోజకవర్గలల్లో టిడిపి ఇంచార్జిలదే పవర్
### పాతతరంలో అధికారం ఎవరిదైనా ఎమ్మెల్యేగా గెలిచిన వారిదే పవర్
### కొత్తతరంలో సీన్ రివర్స్ ఎమ్మెల్యేగా ఓడినా అధికారంలో ఉన్నవారిదే పవర్



**ప్రకాశం ప్రజలకు చేరువ ప్రతినిధి :** 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాబలంతో ప్రత్యార్థిని ఓడించి ప్రజా క్షేత్రంలో విజయం సాధించారు. ఆయా నియోజక వర్గాల ప్రజలు విజయో స్థయని ధివించారు. వారిని శాసనసభకు ప్రజలు పంపించి వారికీ ఆంధ్రప్రదేశ్ లో ఒక సుస్థిరమైన స్థానాన్ని కలిపించారు. ప్రజలు ఇచ్చిన పవర్ తో వారు ఎమ్మెల్యేలుగా గెలిసి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఒక సభ్యునిగా కూర్చున్నారు.కాని వారి పార్టీ రాష్ట్రములో ఘోరంగా ఓడిపోవడం వలన వారిని గెలిపించిన నియోజకవర్గాలలో అధికారం లేకుండ పోయింది.ప్రభుత్వకార్యాలాయల్లల్లో వారికీ కుర్చీవేసేవారే లేరు. కనీసం ఎమ్మెల్యే అనే ప్రోటోకాల్ కూడ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పాటించడంలేదు.ప్రభుత్వ కార్యక్రమాలల్లో వీరి పై ఓడిన వారు పాల్గొనడం జిల్లాలో పెద్ద చర్చనీయంగామారింది. వీరి ప్రత్యార్థులు ఓడినా కూడ వారి పార్టీ రాష్ట్రములో అధికారంలో ఉండటం వలన ప్రభుత్వ అధికారులు ఓడిన వారికి అధిక ప్రాధన్యతనిస్తున్నారు.గెలిసిన ఎమ్మెల్యేలకు శాసన సభలో గౌరవంఉంది గాని స్థానికంగా అధికారులలో గౌరవం లేకపోవడం ప్రకాశం జిల్లాలోని దర్శి, యర్రగొండ నియోజకవర్గాలలో ఒకింత ఆచార్యనికి గురించేస్తున్నది.ఆరెండు నియోజకవర్గా లలో టిడిపి ఇంచార్జిలదే పెత్తనం వారు చెప్పిందే శాసనమైంయిందని ఆయా నియోజకవర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు.జిల్లాలోని దర్శినియోజకవర్గంలో వైసీపీ తరుపున ఎమ్మెల్యేగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గెలవగా అక్కడ టిడిపి అభ్యర్థర్థి గొట్టిపాటి లక్ష్మి ఓడిపోగా , యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీ తరుపున ఎమ్మెల్యేగా తాడిపత్రి చంద్రశేఖర్ గెలవగా టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ఓడిపోయిన విషయం పాఠకులకు విధితమే. ఈరెండు నియోజకవర్గాలలో గత రాజకీయానికి భిన్నంగా నడుస్తుంది.యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రోకాల్ విషయంలో ఒకటి రెండు సార్లు టిడిపి, వైసీపీ పార్టీ నాయకులమధ్య గోడవలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు గతంలో రాష్ట్రములో అధికారంలో ఏ పార్టీ ఉన్న ఎమ్మెల్యేగా ఏ పార్టీవారు గెలిసిన గెలిసి ఎమ్మెల్యేలదే అధికారం. ప్రభుత్వ అధికారులుకూడ వారు చెప్పిన మాట వినేవారు వారినిగౌరవించేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పుడు రాజకీయాలు అంత తారుమారయ్యాయని చెప్పవచ్చు. ఇది ఇంతటితోఆగదు మళ్ళీ ప్రభుత్వం మరిందంటే ఇప్పుడున్న పరిస్థితే అప్పుడు కూడ జరుగుతుంది. కాబట్టి ఈలాంటి రాజకీయాలు భావి తరాలవారికీ ఏమి నేరుపుతాయో చూద్దాం.

## ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో పార్టీలో చేరిన
# 32 వైసిపి కుటుంబాలు



**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి :** కందుకూరు నియోజకవర్గంలో శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభి వృద్ధి పనులకు, ఆయన నాయకత్వానికి ఆకర్షితులై ఇతర పార్టీల నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గురువారం వలేటివారిపాలెం మండ లం, అంకభూపాలపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బక్కమంతుల మాల్యాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చెంచు శ్రీనివాసులు, డీలరు పంది లక్ష్మీనారాయణ బూత్ కమిటీ నెంబరు బత్తుల సైదులు, ప్రగడ తిరుపాలు ప్రగడ అనంతయ్య, పంది మాల్యాద్రి ఆధ్వర్యంలో వడ్డేపాలెం గ్రామానికి చెందిన 32 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీలో చేరిన నూతన సభ్యులకు పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీలో కొత్తగా చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, గుర్తింపు లభిస్తాయని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, ఆయన నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో తెలుగుదేశం పార్టీలో చేరామని తెలిపారు. బత్తుల రమణయ్య బండారు సీతారాములు, బండారు బ్రహ్మయ్య, బత్తుల వెంకటరత్నం, తమ్మిశెట్టి మాలకొండయ్య, బండారు శ్రీను, బండారు శేషగిరి, బత్తుల రాము, బండారు వెంకటేశ్వర్లు, బండారు వెంకట్రామయ్య, బండారు ప్రసాద్, బండారు కొండయ్య, బత్తుల చినరాములు, బండారు సూర్యనారాయణ, కుంచాల శ్రీను, కుంచాల అంకమ్మరావు, బండారు చిన్న వెంకటే, తమ్మిశెట్టి రమణయ్య, బత్తుల చిరంజీవి, బత్తుల గోపి, బత్తుల సీతారాములు, తమ్మిశెట్టి పుల్లయ్య, బండారు రంజాన్, ఉండారు ఖాజావలి, బండారు హజరత్, బండారు వంశీ, బండారు ప్రసాద్, తమ్మిశెట్టి ముత్యాలరాజు, బత్తుల శివ, బత్తుల బ్రహ్మేంద్ర, బత్తుల శేషగిరి, బత్తుల గురవయ్య, బత్తుల రాజమోహన్ కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.



## బోయ పాలెం, ముగ్గుబావి
# వీధిలో వైద్య శిబిరం

**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి** కనిగిరి మున్సిపాలిటీ 9వ వార్డు బోయపాలెం ముగ్గుబావి వీధిలో విష జ్వరాలు వ్యాపించడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్న నేప ధ్యంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి సూచనల మేరకు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో సుమారు 200 మంది వరకు మెడికల్ చెకప్ చేయించు కున్నారు. ఈ కార్యకమంలో టౌన్ పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ , వార్డు అధ్యక్షులు ఎం వి సుబ్బయ్య, రాష్ట ఐటీడీపీ ఉపాధ్యక్షులు షేక్ జంషీర్ అహ్మద్, షేక్ గయాజ్ , క్లస్టర్ ఇంచార్జ్ బుల్లా బాల బాబు, షేక్అఫ్రిది, నీలిశెట్టి అంజి, నాగ అలాగే ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ సచివాలయం సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ 9వ వార్డు కే ఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో
# ఆత్మ హత్య నివారణా వారోత్సవాలు



**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మ హత్య నివారణా దినోత్సవం సందర్భంగా బుధ వారం నుండి శనివారం వరకు ఆత్మ హత్య నివారణా వారోత్సవాలు జరుగుతున్నాయి. అందులోని భాగంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కనిగిరి ప్రిన్సిపాల్ రమణా రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష , జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి డా.కె టి సి పాపారాయుడు, జన విజ్ఞాన వేదిక సభ్యులు దమ్ము మాచర్ల పాల్గొని పాటల ద్వారా మాటల ద్వారా ప్రతిజ్ఞ ద్వారా ఆత్మ హత్య నివారణా కోసం మా వంతు మేము పాటుపడతాం అని విద్యార్థులకు మోటివేషన్ పై అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలను
# ప్రైవేట్ పరంచేయడం తగదు
### పేదల ప్రాణాలతో ముడిపడిన సమస్యను పాలకులువిస్మరించడం కరెక్ట్ కాదు
### మీడియాతో మాజిఎమ్మెల్యే అన్నా రాంబాబు



**మార్కాపురం, ప్రజలకు చేరువ ప్రతినిధి :** రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ఏర్పాటును పి.పి.టి పేరుతో ప్రైవేట్ వారికి అప్పగించి,ప్రభుత్వం చేతులు దులుపుకోవడం బాధ్యతారా హిత్యమని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు అన్నారు. ఒంగోలు నగరంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు,దర్శిఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద రెడ్డి ,ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ వెంకాయమ్మగార్లతో కలిసి మీడియాతో మాట్లాడారు.కూటమి ప్రభుత్వ అనాలోచిత,అసమంజస నిర్ణయాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల పేదరికం,కరువుతో,తీవ్ర దుర్భిక్షంతో సతమవుతున్న మార్కాపురం పరిసర ప్రాంతాలకు,ప్రజానీకానికి తీవ్ర విఘాతమవుతుందన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదప్రజల ఆరోగ్యం,వైద్య విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని మెడికల్ కాలేజీల ఏర్పాటు,నిర్మాణం చేపట్టగా ఈ కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజల శ్రేయస్సును తుంగలో తొక్కి వ్యాపార ధోరణిలో ఆలోచిస్తుందని విమర్శించారు.ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం పట్ల ప్రేమతో డాక్టర్ వైఎస్సార్ ప్రారంభించిన వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి,మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిచ్చి నిధులు విడుదల చేసిందని ఆయన గుర్తు చేశారు.

## నేపాల్ బాధితులను తీసుకురావడంలో
# మంత్రి లోకేష్ కృషి అనిర్వచనీయం
### మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి




**అమరావతి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** ఆపదలో ఉన్న తెలుగువారిని ఆదుకోవడంలో తాత ఎన్టీఆర్, తండ్రి చంద్రబాబు నాయుడులా మంత్రి లోకేష్ ఎప్పుడూ ముందే ఉంటారని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ తెలుగు వారికి ఎక్కడ ఏ కష్టం వచ్చినా మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారు.నేపాల్ లో చిక్కుకున్న 215 మంది తెలుగువారిని స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు లోకేష్ చేస్తున్న కృషి అనిర్వచనీయం. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారి కోసం అనంతపురం పర్యటన రద్దు చేసుకుని మరీ రెండ్రోజుల నుంచి రియల్ టైం గవర్నెన్స్ ద్వారా లోకేష్ వారి యోగక్షేమాల్ని పర్యవేక్షిస్తున్నారు.ఇది తెలుగు ప్రజల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనం.నేపాల్ లో తెలుగు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే జగన్ కనీసం స్పందించలేదు.జగన్ కి ఎప్పుడూ ప్రతిపక్ష హోదా లేదన్న బాధే తప్ప ప్రజల బాధలు పట్టవా? అని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి ప్రశ్నించారు.

# అయ్యో ఇదేమి భోజనం ?
### పర్యవేక్షణ లోపం విద్యార్థులకు శాపం..
### తాలింపు లేని చారు. గుడ్ల పులుసు.. అమలు కానీ మెనూ







**చీడికాడ, ప్రజలకి చేరువ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుంటే ఉపాధ్యాయుల నిర్లక్ష్యం నిర్వాహకుల స్వార్థం వెరసి విద్యార్థులకు శాపంగా మారింది. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని గుంటి కొత్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం మధ్యాహ్నం విలేకరుల బృందం సందర్శించింది. విద్యార్థులకు వండిన అన్నం విద్యార్థులకు పెట్టకుండానే నిర్వాహకులు ప్లాస్టిక్ బకెట్లో అన్నాన్ని తీసి దాస్తున్న సంఘటన విలేకరుల కంటబడింది. దీంతో మధ్యాహ్నం భోజనం నిర్వాహనను పరిశీలించగా పాఠశాలకు 24 మంది విద్యార్థులు హాజరు కాగా నిర్వాహకులు అన్నం వండి తాలింపు పెట్టని నీళ్ల చారు, కోడి గుడ్లను పులుసు పెట్టి వడ్డించేందుకు సిద్ధం చేశారు. మెనూ ఏమిటి అని అడిగితే చారు, గుడ్ల కూర పెడుతున్నామని నిర్వాహకులు చెప్పారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం గురువారం రాగి జావా, సాంబారు కోడిగుడ్ల కూర, అన్నం పెట్టాల్సి ఉంది. అయితే ప్రధాన ఉపాధ్యాయుడు పోతురాజును పిలిచి చారు తాలింపు పెట్టలేదు కదా అంటే రోజు ఇలానే ఉంటుంది ఇందులో వింత ఏముంది అని ప్రధాన ఉపాధ్యాయులు అనడం గమనార్హం. గుడ్ల కూర సాంబారు పెట్టాలి కదా అంటే సమాధానం చెప్పలేదు. కంచాలలో గుడ్ల కూర వేయగా గుడ్లు ఉడకబెట్టినట్లు కనిపిస్తూ గుడ్లు ఉడకబెట్టి చారులో వేసి తీసినట్లు దర్శనమిస్తున్నాయి. ఎటువంటి ఉల్లిపాయలు , టమాట ముక్కలు సైతం కనిపించలేదు. చింతపండు పిసికి అందులో పచ్చిమిర్చి ముక్కలు వేసి ఉడకబెట్టినట్లు కనిపిస్తుందే కానీ ఎటువంటి తాలింపు పెట్టిన దాఖలు లేవు. ఏంటి మిరపకాయలు కరివేపాకు సైతం కనిపించలేదు. తాలింపు ఎందుకు పెట్టలేదని నిర్వాహకులను అడిగితే తొందర వల్ల అలా పెట్టవలసి వచ్చింది గుడ్లలో ఉన్న పులుసుతో సరిపోతుంది కదా అని చెప్పడం చూస్తుంటే మధ్యాహ్నం భోజనం ఎంత నాణ్యతతో పెడుతున్నారో ఇచ్చే అర్థమవుతుంది. సాంబారు గుడ్ల కూర రోజే ఇలా ఉంటే బిర్యానీ చేసే రోజు బిరియాలని లో వేయాల్సిన సరుకులు వేస్తారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థులకు కూరగాయలు వండి పెట్టేందుకు కూరగాయలు కొనుగోలుకు ప్రభుత్వం నెలనెలా సొమ్ము చెల్లిస్తూనే ఉంది. ప్రభుత్వం సొమ్ము చెల్లించినప్పటికీ వీరి కొనుగోలు చేయకుండా ఏదో మొక్కుబడిగా ఉండి ఉచితంగా అందిస్తున్నట్లు తయారు చేస్తున్నారని అభిప్రాయాలు లేకపోలేదు. అసలు నూనె వాడుతున్నారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇంత జరుగుతున్నా సంబంధిత ఉపాధ్యాయులు ఎందుకు స్పందించడం లేదో చూసి చూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో అధికారులకే తెలియాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై పర్యవేక్షణ లోపించడంతో ఇలా జరుగుతుందని ఆరోపణలు లేకపోలేదు. ఈ విషయమై మధ్యాహ్న భోజన పథకం పరిశీలన బాధ్యతలు తీసుకున్న మండల విద్యాశాఖ అధికారి 2 బి వి రమణ ను ఫోనులో సంప్రదించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006.
AND PUBLISHED FROM H NO. 5-212-4, KOTTURU , KANIGIRI, PRAKASAM, ANDHRA PRADESH - 523230 RNI NO : APTEL 2020/80178. CELL : +91 891 934 5606 EDITOR : KUMAR